VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
శుక్రవారం 26 ఏప్రిల్ 2024
సంపుటి.01 సంచిక.279



"వందల ఏళ్ల క్రితం భారతీయులను విభజించి పాలించిన ఈస్ట్ ఇండియా కంపెనీ తరహాలోనే ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ప్రవర్తిస్తున్నారు.

# భాజపా అంటే.. బ్రిటిష్ జనతా పార్టీ

### నమో అంటే నమ్మించి మోసం..

"పదేళ్లుగా ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీని నమో అంటున్నారు. నమో అంటే నమ్మించి మోసం చేయడం. రైతుల ఆదాయాన్ని అదానీ, అంబానీ, అమెజాన్ కంపెనీలకు తాకట్టు పెట్టారు. రాష్ట్ర విభజన అంశాల్లో కీలకమైన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయలేదు. రైల్ కోచ్ ఫ్యాక్టరీని కాజీపేట నుంచి లాతూర్‌కు తరలించారు.

## హామీలు అమలు చేయనందుకే కారా?నాకు కారు

## జీహెచ్ఎంసీలో విలీనంతోనే కంటోన్మెంట్ సమస్యల పరిష్కారం

## అత్తాపూర్, కంటోన్మెంట్ రోడ్‌షోల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, "వందల ఏళ్ల క్రితం భారతీయులను విభజించి పాలించిన ఈస్ట్ ఇండియా కంపెనీ తరహాలోనే ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ప్రవర్తిస్తున్నారు. సముద్రం పక్కన వ్యాపారం చేసుకుంటామంటూ ఈస్ట్ ఇండియా కంపెనీ గుజరాత్‌లోని సూరత్‌లో ప్రస్థానాన్ని ప్రారంభించి.. భారత్‌ను ఆక్రమించింది. బ్రిటిష్‌వారు పాలించినప్పుడు రిజర్వేషన్లు లేవు. వారి ఆలోచనలనే మోదీ, అమిత్‌షా అమలు చేయాలని చూస్తున్నారు. అందుకే భాజపా అంటే భారతీయ జనతా పార్టీ కాదు.. బ్రిటిష్ జనతా పార్టీ. ఆ పార్టీ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా హైదరాబాద్‌లోని అత్తాపూర్ చౌరస్తాలో, కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా అన్నానగర్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్‌షోల్లో ఆయన ప్రసంగించారు.ప్రజల పట్ల కేసీఆర్ దుర్మార్గం..సీఎంగా తొమ్మిదిన్నరేళ్లు పాలించిన కేసీఆర్... ప్రజల పట్ల దుర్మార్గంగా ప్రవర్తించారు. ఇచ్చిన హామీలను అమలు చేయనందుకే ఆయన కారును ప్రజలు

కారా?నాకు పంపించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా పనిచేసిన సాయన్న విషయంలో కేసీఆర్ అనుచితంగా వ్యవహరించారు. ఆయన అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించలేదు. ఉద్యమకారుడు గద్దర్.. కేసీఆర్‌ను కలిసేందుకు ప్రగతిభవన్‌కు వెళ్తే నాలుగు గంటలపాటు బయటే నిలబెట్టి వెనక్కి పంపించారు.

## నిబంధనలు ఉల్లంఘించిన కాంగ్రెస్, బిజెపి

### ఇరు పార్టీల అధ్యక్షులకు ఇసి నోటీసులు

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో పోటాపోటీగా ప్రచారం చేస్తున్న పార్టీలు ఒకడుగు ముందుకేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని ఉల్లంఘిస్తున్నాయి. ఎంసీసీని ఉల్లంఘించినందుకుగానూ ఈసీ దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలకు షాక్ ఇచ్చింది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని అతిక్రమించినందుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఈసీ గురువారం నోటీసులు జారీ చేసింది.ఆయా పార్టీల నేతలు చేసిన వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏప్రిల్ 29 ఉదయం 11 గంటలలోపు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అయితే ఈసీ నోటీసులో నిబంధనలు అతిక్రమించిన నేతల పేర్లను పేర్కొనకపోవడం గమనార్హం. 'సాధారణంగా పార్టీలు తమ అభ్యర్థులపట్ల బాధ్యత కలిగి ఉండాలి. వారి ఆదేశాలు లేకుండా ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దు. కానీ పార్టీల అధినేతలే ఈ కామెంట్లు చేస్తున్నారు. ఉన్నత స్థాయిలో ఉన్నవారి ప్రసంగాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈసీ నిబంధనలు అతిక్రమించినందుకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నడ్డా, ఖర్గేలపై ఉంది. తమ అభ్యర్థులు, ముఖ్యంగా స్టార్ క్యాంపేనర్ల ప్రవర్తనకు రాజకీయ పార్టీలు ప్రాథమిక బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తుల ప్రచార ప్రసంగాలు మరింత తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటాయని తెలిపింది' అని ఈసీ తన నోటీసులో పేర్కొంది.మతం, కులం, వర్గం, భాష ప్రాతిపదికన విద్వేషం, విభజన సృష్టిస్తున్నారని బీజేపీ, కాంగ్రెస్‌లు ఈ మధ్యే పరస్పరం ఆరోపించుకున్నాయి. ఇటీవల, రాజస్థాన్‌లోని ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, చొరబాటుదారులకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి దేశ సంపదను పంచవచ్చని అన్నారు. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ప్రధాని హిందువులు, ముస్లింలను విభజించాలని చూస్తోందని ఆరోపించింది. ఈసీ ప్రధాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కోరింది. మరోవైపు రాహుల్ గాంధీ తన ర్యాలీలలో అనుచిత భాష ఉపయోగించారని బీజేపీ ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేసింది. రాహుల్ గాంధీ తమిళనాడులో భాషా ప్రాతిపదికన ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించారని బీజేపీ ఆరోపించింది. దీంతో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలకు ఈసీ నోటీసులు పంపింది. నోటీసుపై ఇరుపార్టీలు ఇంకా స్పందించలేదు. 2024 లోక్‌సభ ఎన్నికల తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19న ప్రారంభమైంది. జూన్ 1 వరకు 44 రోజుల పాటు ఓటింగ్ ఏడు దశల్లో జరుగుతుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.



## సిరిసిల్ల ఉరిసిల్లగా మారింది..



కరెంటు, నీళ్లు రాకపోవడమే కాంగ్రెస్ తెచ్చిన మార్పు..

కరెంటు, తాగునీరు, సాగునీరు ఇవ్వకపోవడమే కాంగ్రెస్ తెచ్చిన మార్పు అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ ఎద్దేవా చేశారు.

కేసీఆర్ మళ్లీ రావాలంటే భారాస అభ్యర్థులను గెలిపించండి: రోడ్‌షోలో కేటీఆర్

2 లో

## భారాస.. కాంగ్రెస్ కలిసిపోయాయ్

కేంద్రంలో భాజపా ప్రభుత్వం ఉంటేనే తెలంగాణలో సంపూర్ణ అభివృద్ధి జరుగుతుందని భాజపా అగ్రనేత, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. మూడోసారి నరేంద్ర మోదీని ప్రధానిగా చేస్తే తెలంగాణలో అవినీతిని అంతం చేస్తారని ప్రకటించారు.



2 లో

## నినాదాలు తప్ప.. నిధులివ్వని మోదీ

నల్గొండ: 'మోదీ వల్లే తెలంగాణకు అన్యాయం జరిగింది. భాజపా పదేళ్ల పాలనలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదు. తీవ్ర నష్టం జరిగింది. మేకిన్ ఇండియా, సబ్‌కా సాథ్- సబ్‌కా వికాస్, బేటీ బచావో, బేటీ పఢావో లాంటి నినాదాలు తప్ప మోదీ రాష్ట్రానికి నిధులిచ్చింది లేదు. దేశవ్యాప్తంగా దళితులు, మహిళలపై దాడులు, నిరుద్యోగం, పేదరికం పెరిగాయి. 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఏ ఒక్కటీ నింపలేదు. భాజపా ఓట్ల కోసం వస్తుంటే.. కాంగ్రెస్ ఒట్లతో వస్తోంది. యువత, రైతులు, మహిళలు ఆలోచించి పరిణతితో భారాసకు ఓటేయాలి' అని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కేసీఆర్ 'పోరుబాట బస్సుయాత్ర' రెండోరోజు ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొనసాగింది. భువనగిరిలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన రోడ్‌షోలో కేసీఆర్ పాల్గొన్నారు. అనంతరం పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా నిర్వహించిన కూడలి సమావేశంలో ప్రసంగించారు. డాలర్‌తో రూపాయి విలువ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.83కి చేరిందని.. ఇదంతా భాజపా, మోదీ పాలన ఫలితమేనని కేసీఆర్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. మైనార్టీలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ఓటేస్తే భాజపాకు ఓటేసినట్లేనని, భారాస లౌకిక పార్టీ అన్నారు. తన బిడ్డను అరెస్టు చేసినా భయపడటం లేదని, మోదీతో పోరాడతామని తెలిపారు. మళ్లీ భారాస సర్కారే వస్తుందని, మైనార్టీలకు గతంలో ఇచ్చిన అన్ని పథకాలనూ అందిస్తామన్నారు.

**భువనగిరిలో భాజపా, కాంగ్రెస్ మిలాఖత్**

'యాదాద్రిలో అద్భుతంగా దేవాలయం నిర్మించుకున్నాం. యాదగిరిగుట్టను ఏనాడూ ఓట్ల కోసం వాడుకోలేదు. భాజపాకు భారాస బీటీం అని కొంత మంది విమర్శిస్తున్నారు. భువనగిరి మున్సిపాలిటీలో భాజపా, కాంగ్రెస్ మిలాఖత్ అయి.. కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తికి ఛైర్మన్, భాజపాకు వైస్ ఛైర్మన్ ఇచ్చారు. ఇప్పుడు ఎవరు ఎవరికి బీ టీం? భాజపా హయాంలో ఒక్క నవోదయ పాఠశాల, వైద్య కళాశాల రాలేదు. ఎన్నోసార్లు లేఖలు రాసినా, దిల్లీ వెళ్లి మొరపెట్టుకున్నా కేంద్ర ప్రభుత్వం సాయం చేయలేదు. ప్రస్తుతం భాజపా నుంచి పోటీ చేస్తున్న వ్యక్తి గతంలో ఎంపీగా ఉన్నప్పుడు నవోదయ పాఠశాల తీసుకురాలేదు.

## ముదురుతున్న ఎండలు గ్రామాల్లో మంచినీటి సమస్యలు

కాకినాడ: వేసవి కాలం ముదరడంతో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు మొదలయ్యాయి. చాలీచాలని నీటితో కాలం నెట్టుకొస్తున్నారు. ఇప్పుడు అదనంగా కరెంటు కోతలతో ఏ రోజు నీరు వస్తుందో తెలియని పరిస్థితి. గ్రామాల ప్రజల దాహార్తి తీర్చే నిర్వహణ తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఆయా ప్రాంతాల్లో తరచూ ప్రధాన పైప్‌లైన్‌లో లీకేజీల వల్ల కొన్ని గ్రామాలకు నీటి సరఫరా జరగడంలేదు. గత నెల రోజులుగా కరెంటు కోతలతో నీటి



ఇబ్బందులు మరింత పెరిగాయి. కొన్ని గ్రామాలకు రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతోంది. కొన్నిచోట్ల కాంట్రాక్టు సిబ్బందికి ఎనిమిది నెలలుగా జీతాలు లేక ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టుకు లక్షలు వెచ్చించి ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేసుకున్నా కరెంటు కోతలతో ప్రయోజనం లేకుండా పోయింది. మండు వేసవిలో గ్రామాల తాగునీటి సరఫరా భారంఆ మారుతోంది.



# డ్రై ఫ్రూట్స్ తింటే..

ఈ రోజుల్లో అధిక బరువు కారణంగా ఇబ్బంది పడేవారి సంఖ్య పెరుగుతోంది. చాలా మంది బరువు తగ్గడానికి.. కఠిన ఆహార నియమాలు పాటిస్తూ ఉంటారు. కొందరు తినడం మానేసి కడుపు కాల్చుకుంటుంటే.. మరికొందరు రుచి లేని ఆహారం తింటూ ఇబ్బంది పడుతుంటారు. కడుపు కాల్చుకోకుండా, టేస్టీ ఫుడ్ తింటూ కూడా బరువును తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఆ కోవకు చెందినవే డ్రై ఫ్రూట్స్. బరువును తగ్గించడానికి, కంట్రోల్‌లో ఉంచడానికి డ్రై ఫ్రూట్స్ తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. డ్రై ఫ్రూట్స్‌లోని మినరల్స్, విటమిన్స్, మంచి కొవ్వులు.. బరువును తగ్గించడానికి సహాయపడతాయి.

బరువు ఎలా తగ్గిస్తాయి.. మన డైట్‌లో డ్రై ఫ్రూట్స్ చేర్చుకుంటే.. మెటబాలిక్ రేట్ మెరుగుపడుతుంది. వీటినిలోని మినరల్స్, ఎంజైమ్స్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి.. ఇవన్నీ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ అధిక జీవక్రియ రేటుకు దారితీస్తుంది, ఫలితంగా శరీరంలో వేడి ఉత్పత్తి పెరిగి.. శక్తి వ్యయం పెరుగుతుంది. డ్రైఫ్రూట్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది మీ కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది, అతిగా తినకుండా నిరోధిస్తుంది. డ్రై ఫ్రూట్స్ శరీరంలోని కొవ్వుగా నిల్వ ఉన్న కేలరీల సంఖ్యను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఏ డ్రైఫ్రూట్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.









ఎండుద్రాక్ష.. ఎండుద్రాక్ష తరచు మీ ఆహారంలో చేర్చుకుంటే.. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలు తీసుకుంటే.. ఇంకా ప్రభావవంతంగా పని చేస్తాయని అంటున్నారు. ఇవి స్వీట్ క్రేవింగ్స్‌ను తగ్గిస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. ఎండుద్రాక్షలో సోడియం తక్కువగా ఉంటుంది. అయోడిన్, ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి బరువును కంట్రోల్‌లో ఉంచడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. డ్రై అంజీర్‌లో ఫైబ్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, జీర్ణక్రియకు సహాయపడుతుంది.తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నిరోధిస్తుంది. అంజీర్‌లోని పోషకాలు..జీవక్రియ రేటును ప్రోత్సహిస్తాయి. వీటిలో సమృద్ధిగా ఉండే.. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ వ్యాయామం చేసే సమయంలో ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి తోడ్పడతాయి. వీటిలోని ఫైబర్, పొటాషియం.. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, శరీరంలో నీటి నిలుపుదలను తగ్గిస్తాయి. తాజా పండ్ల కంటే క్యాలరీలు తక్కువగా ఉంటాయి.

బాదం.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఆరోగ్యాన్నిచ్చే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఉండదు. విటమిన్-ఇ శాతం ఎక్కువే. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలోని మెగ్నీషియం రక్తంలోని చక్కెరల్ని అదుపు చేస్తుంది. తద్వారా ఆహారం ఎక్కువగా తినాలన్న కోరిక తగ్గుతుంది. ఖర్జూరంలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువ కాలం నిండుగా ఉంచుతుంది. మీరు అతిగా తినకుండా నిరోధిస్తుంది. ఖర్జూరంలోని విటమిన్ శక్తిని పెంచుతుంది. ప్రొటీన్లు, క్యాల్షియం, ఇనుము, పొటాషియం, మెగ్నీషియం, కాపర్.. ఎ, బి1, బి2.. వంటి విటమిన్లు, ఫ్రక్టోజ్, సెల్యులోజ్, ఫైబర్, ఎలక్ట్రోలైట్స్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి.



# మైదా, వరి పిండి బదులు..!

మనం ఇంట్లో ఎక్కువగా వరి పిండి, గోధుమ పిండి, మైదా ఎక్కువగా వాడుతుంటాం. చపాతీ, దోశలు, పిండి వంటలు చేయడానికి ఎక్కువగా పిండ్లే ఎక్కువగా వాడుతుంటారు. ఇక మైదాతో బిస్కెట్లు, బ్రెడ్డు, పఫ్‌లు, రోల్స్, నూడుల్స్, మంచూరియా ఇలా ఏది చూసినా అదే. మైదాలాంటి రిఫైండ్ పిండితో చేసిన పదార్థాలు దీర్ఘకాలిక వ్యాధులకు కారణవుతాయి. దీని వల్ల జీర్ణవ్యవస్థ దెబ్బతినడమే కాక గుండె సంబంధిత జబ్బులు, క్యాన్సర్ తదితర ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతేకాదు.. వరి, గోధుమ పిండిని మితంగానే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పోషకాల కంటెంట్, ఫైబర్ అధికంగా ఉండే.. పిండిని మన ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ పోషకాలు, గ్లూటెన్ ఫ్రీ , ఫైబర్ ఉండే తృణధాన్యాల పిండ్లు మన ఆహారంలో చేర్చుకోవాలని అంటున్నారు. శనగపిండి... శనగలు ప్రొటీన్ స్టోర్ హౌస్. అంతేకాదు వీటిలో ఎ,సి,బి6,పోలేట్,నియాసిన్, థైమీన్,మాంగనీస్, ఫాస్పరస్, ఐరన్, కాపర్ లాంటి విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇది గ్లూటెన్ ఫ్రీ, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇందులో ఉండే ఫైబర్‌తో మలబద్ధకం సమస్య రాదు. పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండె జబ్బులు రాకుండా చూడటమే కాదు.. బీపీని అదుపులో ఉంచుతుంది. మీరు వరి, మైదాకు బదులుగా శనగపిండిని వాడొచ్చు. క్వినోవా పిండిలో మన శరీరానికి కావాల్సిన తొమ్మిది రకాల అమైనో యాసిడ్స్ ఉంటాయి. వీటితో పాటు ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. వీటితో పాటు మెగ్నీషియం, కాపర్ వంటి మినరల్స్ ఉంటాయి. ఇవి ఎముక ఆరోగ్యానికి, జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పైగా ఇందులో గ్లూటెన్ ఉండదు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. ఓట్స్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ. ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలనిపించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. మైదా, వరి పిండికి బదులుగా ఇది మీ ఆహారంలో చేర్చుకుంటే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బ్రౌన్ రైస్ పిండి గ్లూటెన్ ఫ్రీ. దీనిలో మెగ్నీషియం, ఫాస్పరస్ విటమిన్ బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇది జీర్ణక్రియలో సహాయపడుతుంది. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. బాదం పిండిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది, బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. కొబ్బరి పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది.







# ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట..













చాలా మందికి ఉదయాన్నే టీ, కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే, ఈ టీల కంటే కొన్ని టీలు తాగడం వల్ల హెల్త్ చాలా బావుంటుంది. అదే బ్లాక్ టీ. మరి బ్లాక్ టీ తాగడం వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి. రెగ్యులర్ టీ, కాఫీల బదులు ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట.. టీ లేనిదే చాలా మందికి గడవదు. కానీ, ఉదయాన్నే తాగితే జీర్ణ సమస్యలు వంటివి వస్తాయి. మరి అలా కాకుండా టీ తాగినా ఎలాంటి సమస్యలు రావొద్దొంటే హెల్దీ టీలకి షిఫ్ట్ అవ్వాల్సిందే. అందులో డార్క్ టీ కూడా ఒకటి. ఈ టీ తాగితే బ్లడ్ షుగర్, డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. బ్లాక్ టీ.. బ్లాక్ టీ అనేది ఆక్సీకరణ చెందిన ఆకులతో తయారైన టీ. ఇది చైనాకి చెందిన ట్రీ. బ్లాక్ టీ ఆక్సీకరణ చేసిన టీ. గ్రీన్ అలా కాదు. దీనిని ఆక్సీకరణ కాని టీ. రెగ్యులర్‌గా ఈ టీ తాగితే ప్రీ డయాబెటిస్ వచ్చే ప్రమాదం 53 శాతం తక్కువగా ఉందని, అదే విధంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 47 శాతం తగ్గిందని పరిశోధకులు చెబుతున్నారు. దీనికి వయస్సు, లింగం, జాతి, బాడీమాస్ ఇండెక్స్ వంటి వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అయితే, మీరు టీ తాగినప్పుడు అందులో చక్కెర, తేనె వంటి వంటి ఎలాంటి స్వీటెనర్స్ వాడొద్దు. పరిశోధనల్లో.. కొన్ని అధ్యయనాల్లో పాల్గొన్న 1,923 మందికి 436 మందికి డయాబెటిస్ ఉంది. 352 మందికి ప్రీడయాబెటిస్ ఉంది. 1, 135మందికి సాధారణ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఉన్నాయి. టీ తాగడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గినట్లుగా గుర్తించారు. షుగర్ తగ్గడం.. అధ్యయనాల ప్రకారం డార్క్ టీ తాగితే డయాబెటిస్ ప్రమాదం తగ్గడం, ఇన్సులిన్ నిరోధకత పెరగడం జరుగుతుంది. కాబట్టి, మీ రక్తంలో చక్కెర కంట్రోల్ అవుతుంది. రెండోది మీ మూత్రంలో గ్లూకోజ్ విసర్జనని పెంచుతుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. రోజూ డార్క్ టీ.. రోజూ ఈ టీ తాగితే మాత్రమం సరిపోదు. మీరు మరి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రాసెస్డ్ ఫుడ్స్ తగ్గించుకోవాలి. వీటిలో కొవ్వు, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని తగ్గించి వాటి బదులు తాజా కూరగాయలు, పండ్లు తీసుకోండి. ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కాంపౌండ్స్ ఎక్కువగా ఉండడంతో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది. నీరు ఎక్కువగా తాగాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది.

# ఈజీగా బరువు తగ్గుతారు..







అధిక బరువు అనేది లైఫ్‌స్టైల్ సరిగ్గా లేకపోవడంతో వస్తుంది. దీని వల్ల ఎన్నో సమస్యలు వస్తాయి. కొలెస్ట్రాల్ పెరగడం, హైబీపి, పక్షవాతం, గుండెపోటు వంటి వ్యాధులు వస్తాయి. చాలా మంది బరువు తగ్గడంపై శ్రద్ధ చూపరు. ఊబకాయాన్ని సీరియస్‌గా తీసుకోరు. కానీ, ఇది అనేక సమస్యలకి కారణం. కాబట్టి, బరువు తగ్గాలి. అది ఈజీగా ఎలానో తెలుసుకోండి.

మూడు వారాల్లోనే.. ఆయుర్వేద నిపుణుడు డా. దీక్షా భావ్‌సర్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని వెయిట్‌లాస్ రెసిపీస్ గురించి చెబుతున్నారు. మీరు ఈ ఆయుర్వేద బరువు తగ్గించే టిప్స్ ఫాలో అయితే, కేవలం 3 వారాల్లో బరువు తగ్గొచ్చు. ఆయుర్వేద నిపుణుల ప్రకారం బరువు తగ్గడాన్ని ఈజీగా చేయడంలో అల్లం నీరు హెల్ప్ చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కొవ్వుని కరిగించి కార్బోహైడ్రేట్స్ జీర్ణం చేయడానికి, ఇన్సులిన్ ఉపయోగించే శరీర సామర్థ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. కాబట్టి, వెయిట్ లాస్ మేనేజ్‌మెంట్‌కి హెల్ప్ చేస్తుంది. సూర్యనమస్కారం.. సూర్య నమస్కార్ అనేది 12 విభిన్న యోగా భంగిమల పూర్తి చక్రం. ఇది ఎన్నో లాభాలని అందిస్తుంది. సూర్య నమస్కారం బరువు తగ్గడానికి కూడా హెల్ప్ చేస్తుంది. ఒక్కసారి సూర్య నమస్కారం సరిగ్గా చేస్తే 13.90 కేలరీలు బర్న్ అవుతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా 12 సార్ల చేయాలని నిపుణులు చెబుతున్నారు. కపాలభాతి.. ప్రాణాయామం బరువు తగ్గడానికి మంచిది. ఇది నేరగా మన శరీర జీవక్రియ రేటు, ప్రేగు ఆరోగ్యం, జీవక్రియకి సంబంధించిన సమస్యలు దూరం చేసేందుకు రెగ్యులర్‌గా 10 నుంచి 15 నిమిషాల పాటు ఈ ప్రాణాయామాన్ని చేస్తే త్వరగా రిజల్ట్ ఉంటుంది. వాకింగ్.. ఉదయం, సాయంత్రం 40 నుంచి 50 నిమిషాల పాటు నడవడం వల్ల అధికబరువు తగ్గుతారు. ఎందుకంటే ఇది కేలరీలను బర్న్ చేయడానికి హెల్ప్ చేస్తుంది. రెగ్యులర్‌గా నడిస్తే పొట్టలోని కొవ్వు కరిగిపోతుంది. నిపుణులు ప్రకారం.. బరువు తగ్గడంలో డైట్ కూడా కీ రోల్ పోషిస్తుంది. మరీ ముఖ్యంగా సూర్యోదయం తర్వాత, సూర్యాస్తమయానికి ముందే తినడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు. దీనిని ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్ అనొచ్చు. అంటే ఉదయం 9 స్టార్ట్ చేస్తే 5 ముగించడం, 10కి తింటే 6కి లాస్ట్ మీల్, 7 అయితే, 11కి లాస్ట్ మీల్ ఉండాలి. ఇలా కొన్ని టిప్స్ పాటించడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు.


# చెమట పడుతుందా..



చాలా మందికి ఏ కాలమైనా సరే చేతలు, కాళ్ళల్లో చెమట ఎక్కువగా పడుతుంది. ఇది సమస్యలా కనిపిస్తుంది. దీని వల్ల ఏ వస్తువులు పట్టుకున్నా కూడా ఇబ్బందిగా ఉంటుంది. అందుకే ఈ సమస్యని తగ్గించేందుకు ఎలాంటి టిప్స్ పాటించాలో చూద్దాం. సాధారణంగా ఎక్కువగా పరుగెత్తినా, నడిచినా, కష్టమైన బరువు మోసినా చెమటలు వస్తుంటాయి. కానీ, మరికొంతమందికి ఏం చేయకపోయినా అరచేతులు, పాదాలకు చెమటలు వస్తాయి. అలాంటి వారు బూట్లు, చెప్పులు వేసుకున్నా జారుతుంటాయి. దీని వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది. దీనికోసం కొన్ని టిప్స్ ఫాలో అయిపోవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

ముందుగా మీరు చేతులు, కాళ్ళని శుభ్రంగా క్లీన్ చేయాలి. ఇందుకోసం ఎక్కువగా హార్డ్ స్మెల్ వచ్చే సోప్స్ కాకుండా మైల్డ్ సోప్స్ వాడొచ్చు. దీని వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుంది. యాంటీ పెర్స్పిరెంట్స్.. ఇవి మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. ఇవి పాదాలు, చేతుల కోసమే తయారైన ఓ లిక్విడ్. దీనికి అల్యూమినియం క్లోరైడ్ చేతులు, కాళ్ళలో చెమట ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఇక కాళ్ళకి చెమట వచ్చే వారు గట్టిగా ఉండే షూ వేసుకోవడం మంచిది కాదు. వదులుగా ఉండేవాటిని తీసుకోవాలి. తేలికైన పదార్థాలతో తయారైన షూ వేసుకోవాలి. అరికాళ్ళలో చెమట వచ్చే వారు సాక్స్ ఎంచుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిని పీల్చుకునే మృదువుగా కాటన్ సాక్స్‌లు వాడడం మంచిది. ఇది అదనపు చెమటను గ్రహిస్తుంది. చేతులు, కాళ్ళ నుండి అదనపు చెమటను పీల్చడానికి టాల్కమ్ పౌడర్ వాడొచ్చు. వీటితో పాటు మొక్కజొన్న పిండిని కూడా వాడొచ్చు. దీని వల్ల అదనపు తేమ తగ్గుతుంది. చేతులు, కాళ్ళు ఎక్కువగా చెమట పట్టే సమస్య ఉన్నవారు బ్లాక్ టీ వాడొచ్చు. బ్లాక్ టీ డికాషన్‌లో అరచేతులు, అరికాళ్ళని 20, 30 నిమిషాలు ఉంచండి. ఇందులో ఆస్ట్రింజెంట్ లక్షణాలు అరచేతులు, పాదాల్లో అధిక చెమటని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ నీటిలో మిక్స్ చేసి అందులో చేతులు, కాళ్ళు 15 నిమషాల పాటు ఉంచండి. తర్వాత క్లీన్ చేయండి.

# ఏ బిందీ పెట్టుకుంటే మంచిదంటే..




బొట్టు.. ఇంతకుముందు కాలంలో అయితే కుంకుమ పెట్టుకునే వారు. కాలం మారేకొద్దీ ఇది ఫుల్ ట్రెండీగా మారిపోయింది. ఇందులోనే ముఖాకృతిని బట్టి ఎలాంటి స్టిక్కర్స్ ఎంచుకోవాలో ఇలా తెలుసుకోండి. వీటి వల్ల మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవచ్చు. బొట్టు.. ముఖానికి అందాన్నివ్వడంలో ఈ బొట్టు కీ రోల్ పోషిస్తుంది. నేడు మార్కెట్‌లో ఎన్నో రకాల, రంగుల ఆకారాల బిందీలు దొరుకుతున్నాయి. వీటన్నింటిని మీరు కూడా స్టైల్ చేయాలనుకుంటున్నారా. ఇక్కడ కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవాలి. అప్పుడే మంచి లుక్ వస్తుంది. మరి ఆ టిప్స్ ఏంటో చూద్దాం. మీ ఫేస్ షేప్ గుండ్రంగా ఉంది. కానీ, మీరు అలాంటి గుండ్రంగా ఉండేవాటిని ఎంచుకోవద్దు. మీరు చక్కగా పొడుగ్గా ఉండే కొన్ని బిందీలు ఎంచుకోవచ్చు. దీని వల్ల మీ లుక్ ఎలివేట్ అవుతుంది. చూడ్డానికి నీట్‌గా కనిపిస్తుంది. హార్ట్ షేప్.. ఈ ఫేస్ షేప్ ఉన్నవారి నుదురు, గడ్డం చదునుగా ఉంటుంది. కాబట్టి, వీరు కూడా గుండ్రంగా ఉండే వాటిని ఎంచుకుంటే నుదురు మరీ పెద్దగా అనిపిస్తుంది. కాబట్టి, చిన్న గుండ్రంగా ఉండే బిందీలు పెట్టుకోవాలి. డైమండ్ షేప్.. వీరికి నుదురు చిన్నగా ఉంటుంది. గడ్డం, ముఖాకృతి చక్కగా ఉంటుంది. వీరు మరీ ఎక్కువగా డిజైన్స్ ఉండేవాటి కాకుండా సింపుల్‌గా ఉండే బిందీలు పెట్టుకోవడం మంచిది.. ఓవల్ షేప్.. ఓవల్ షేప్ ఉన్నవారికి నుదురు, గడ్డం ఉండేవారికి పొడుగ్గా ఉండే బిందీల కంటే గుండ్రంగా ఉండే ఎలాంటి బిందీలైనా ఎంచుకోవచ్చు. వీరికి ఇవి సరిగ్గా సరిపోతాయి. చతురస్రాకారంగా.. చతురస్రాకారం ఫేస్ షేప్ ఉన్నవారు కూడా అన్ని డిజైన్స్ కాకుండా మంచి హైలైట్‌గా ఉండే గుండ్రని, చంద్రుని ఆకారంలో ఉన్న బిందీలు పెట్టుకోవచ్చు. దీని వల్ల మీ ముఖం చూడ్డానికి చక్కగా కనిపిస్తుంది. కొన్ని గుర్తుంచుకోవాలి.. అయితే, మ్యాచింగ్ బిందీ పెట్టుకోవడం అనేది ఇంతకు ముందు ఫ్యాషన్. ఇప్పుడు కాంట్రాస్ట్ కూడా పెట్టుకోవచ్చు. మీరు వేసుకునే డ్రెస్‌లో ఏదైనా చిన్న మ్యాచింగ్ ఉన్న కలర్ బిందీ పెట్టుకోండి. దీంతో మీ బిందీ ఎలివేట్ అవుతుంది. కాబట్టి, ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అదే విధంగా మీరు ఎప్పుడు ఒకేలా కాకుండా కొన్ని ట్రై చేస్తుండాలి. దీంతో మీకే అర్థమవుతుంది. మీకు ఎలాంటి డిజైన్స్ నచ్చుతాయో. అదే విధంగా బిందీలను కొనేటప్పుడు మంచి బ్రాండ్‌వి కొనాలి. దీంతో ఎక్కువసేపు అవి ఉంటాయి. కొన్ని బిందీలు త్వరగా ఊడిపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే పౌడర్ రాయాలి. టాల్కమ్ పౌడర్, కాంపాక్ట్ పౌడర్ వంటివి రాయాలి. ఆ తర్వాత బిందీ పెట్టాలి. అప్పుడు ఆ బిందీ ఎక్కువసేపు ఉంటుంది.

# కొబ్బరినూనెతో..!



కొబ్బరి నూనెను కేశ సంరక్షణకు ఎక్కువగా వాడుతుంటాం. చాలా ప్రాంతాల్లో దీన్ని వంటకు కూడా వాడుతుంటారు. కొబ్బరినూనె మన డైట్?లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కొబ్బరి నూనె మన నోటి పరిశుభ్రతను కాపాడుకోవడానికీ మీకు తెలుసా..? కొబ్బరి నూనెలో యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫమేటరీ, యాంటీఆక్సిడెంట్ నోటి ఆరోగ్యాన్ని కాపాడటానికి తోడ్పడతాయి. దంత క్షయాన్ని నివారించవచ్చు.. కొబ్బరి నూనె స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ వంటి నోటి బ్యాక్టీరియాను నాశనం చేయడానికి సహాయపడుతుంది. స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ దంత క్షయానికి, కావిటీస్‌కు ఇది ప్రధాన కారణం. నోటి దుర్వాసన తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలో లారిక్ యాసిడ్ ఉంటుంది, దీనిలో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. ఈ సంతృప్త కొవ్వు హెలికోబాక్టర్ పైలోరీ, హెలిటోసిస్ (దుర్వాసన)కి దోహదపడే బ్యాక్టీరియా వృద్ధిని నిరోధించడానికి తోడ్పడుతుంది.చిగురువాపుకు చికిత్స చేస్తుంది..కొబ్బరి నూనె చిగుళ్ల వ్యాధి, చిగుళ్లలో మంట, చికాకు కలిగించే చిగుళ్ల వ్యాధికి చికిత్స చేస్తుంది. చిగుళ్ల వాపు కారణంగా, దంత నష్టం జరిగే అవకాశం ఉంది. టూత్ సెన్సిటివిటీని తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలోని ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీమైక్రోబయ ల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియాను తొలగిస్తాయి, ఫలకం ఏర్పడకుండా నిరోధిస్తాయి. కొబ్బరి నూనె.. పళ్ల సెన్సిటివిటీని కూడా తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను ఉపయోగించడం వల్ల చిగుళ్లు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.



## ఆ టైమ్‌లో డబ్బులు ఆయన ఇచ్చారు

విజయ్ దేవరకొండ ఇక సినిమాలోని పాటలు టీజర్ అలాగే ట్రైలర్ కూడా మరింత హైప్ క్రియేట్ చేశాయి. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ దిల్ రాజు ప్రొడక్షన్లో చేసిన మొదటి చిత్రం ఫ్యామిలీ స్టార్ ఈనెల 5వ తేదీన గ్రాండ్ గా విడుదలకు కాబోతున్న విషయం తెలిసిందే. గీత గోవిందం లాంటి సినిమా తర్వాత విజయ్ పరుశురామ్ దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. దీంతో ఈ సినిమాపై ముందుగానే పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ అయ్యాయి. ఇక సినిమాలోని పాటలు టీజర్ అలాగే ట్రైలర్ కూడా మరింత హైప్ క్రియేట్ చేశాయి. మొత్తానికే సినిమా ప్రమోషన్స్ తో కూడా మంచి అంచనాలను క్రియేట్ చేసుకుంది. ఇక ఫ్యామిలీ స్టార్ సినిమా ప్రమోషన్ ఈవెంట్ మేకర్స్ సినిమాలోని అనేక రకాల విషయాలను తెలియజేశారు. అలాగే విజయ్ దేవరకొండ తన పర్సనల్ లైఫ్ లోని మరికొన్ని విషయాలను కూడా తెలియజేశాడు. దేవరకొండ మరో ఆన్సర్! తన ఆర్థిక పరిస్థితుల గురించి కూడా చెప్పాడు. ఒకానొక టైం లో హీరోగా చేసిన తర్వాత కూడా కొన్నిసార్లు డబ్బులు ఉండేవి కావు అని ఆ టైంలో వేరొకరిని అడగాల్సి వచ్చింది అని వివరణ ఇచ్చాడు. ముఖ్యంగా కోవిడ్ టైమ్ లో నాకు డబ్బులు టైట్ ఉంటే అప్పుడే దిల్ రాజు గారు బ్యాక్ టు బ్యాక్ కథలు పంపిస్తున్నారు. అయితే ఆ టైంలో స్క్రిప్టులు కాదు ముందు కొన్ని డబ్బులు ఉంటే ఇవ్వండి అని చాలా టైట్ గా ఉంది అని నేనే స్వయంగా అడిగాను. అలా అడగ్గానే దిల్ రాజు గారు వెంటనే కొన్ని డబ్బులు ఇచ్చారు అని విజయ్ దేవరకొండ తెలియజేశాడు. సాధారణంగా దిల్ రాజు అయితే ముందుగానే ఏ హీరోకి కూడా అడ్వాన్స్ ఇవ్వడు. స్క్రిప్ట్ ఓకే అయితేనే హీరో కైనా దర్శకుడు కైనా అడ్వాన్స్ ఇస్తాడు. ఈ విషయం ఇండస్ట్రీలో అందరికీ తెలుసు. ఇక విజయ్ దేవరకొండ అలా అడగగానే దిల్ రాజు ఇచ్చేశారట. విజయ్ చెప్పిన ఆ విషయాన్ని దిల్ రాజు అంగీకరిస్తూ ఆ టైంలో విజయ్ అడగగానే ఇచ్చేసాను అని అందులో పెద్దగా ఆలోచించలేదని అన్నాడు. ఇక ఇలాంటి మంచి హీరోతో సినిమా చేస్తున్నందుకు చాలా హ్యాపీగా ఉంది.. మంచి బాండింగ్ తో సినిమా కొనసాగింది అని అన్నారు. అలాగే విజయ్ తో మరో రెండు సినిమాలు చేయడానికి కూడా అగ్రిమెంట్ చేసుకున్నట్లు దిల్ రాజు వివరణ ఇచ్చాడు.



## గుండె బద్దలు కొట్టిన బుట్టబొమ్మ



పూజా హెగ్డే బాయ్ ఫ్రెండ్ అంటూ గత కొన్ని రోజులుగా బీ టౌన్‌లో వార్తలు వస్తూనే ఉన్నాయి. రోహన్ మెహ్రాతో పూజా హెగ్డే కనిపించే వీడియోలతో రకరకాల రూమర్లు పుట్టుకొచ్చాయి. కానీ తామిద్దరం మంచి స్నేహితులమని పూజా హెగ్డే చెబుతుంటుందట. పూజా హెగ్డే జోరు ఇప్పుడు తెలుగులో తగ్గింది. వరుసగా ఫ్లాపులు రావడంతో పూజా హెగ్డేను తెలుగు మేకర్లు పక్కన పెట్టేసినట్టుగా కనిపిస్తోంది. ఇక తమిళంలోనూ ఈ బుట్టబొమ్మకు అంతగా ఆఫర్లు రావడం లేదనిపిస్తోంది. ఇక పూజా హెగ్డేకు అంతో ఇంతో బాలీవుడ్‌లోనే ప్రాజెక్టులు వస్తున్నాయి. సల్మాన్ ఖాన్‌తో చేసిన చిత్రం డిజాస్టర్ అయింది. విజయ్ బీస్ట్ కూడా బెడిసి కొట్టేసింది. తెలుగులో అయితే హిట్టు కొట్టి చాలా రోజులు అవుతోంది. ఇక సినిమాల సంగతి పక్కన పెడితే.. పూజా హెగ్డే తన అందాలతో నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది.

ఇక ఇప్పుడు పూజా హెగ్డే బాయ్ ఫ్రెండ్ అంటూ నెట్టింట్లో చర్చలు జరుగుతున్నాయి. గత మూడు నాలుగేళ్లుగా పూజా హెగ్డే బాయ్ ఫ్రెండ్ ఎవరనేదానిపై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. తారా సుతారియ ఎక్స్ బాయ్ ఫ్రెండ్ రోహన్ మెహ్రాతో ఆ మధ్య బీ టౌన్‌లో బాగానే కనిపించింది పూజా హెగ్డే. దీంతో ఈ ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, డేటింగ్ చేస్తున్నారని అంతా అనుకున్నారు. కానీ ఆ ఇద్దరూ మంచి ఫ్రెండ్స్ మాత్రమే అని తరువాత వార్తలు వచ్చాయి. మళ్లీ ఇన్ని రోజులకు ఈ ఇద్దరి మీద చర్చలు జరుగుతున్నాయి. నెట్టింట్లో ప్రస్తుతం ఒక వీడియో బాగానే ట్రెండ్ అవుతోంది. ఇది పాతదా? కొత్తదా? అన్న విషయం క్లారిటీ లేదు. కానీ అతను మాత్రం పూజా హెగ్డే బాయ్ ఫ్రెండ్ అంటూ కామెంట్లు కనిపిస్తున్నాయి. దీంతో పూజా హెగ్డే ఫ్యాన్స్ బ్రోకెన్ హార్ట్ సింబల్స్‌ను షేర్ చేస్తున్నారు. ఎంత పని చేశావ్ బుట్టబొమ్మ అంటూ తెగ తల్లడిల్లిపోతోన్నారు. ప్రస్తుతం కారులో పూజా హెగ్డే, అతగాడు ఉన్న వీడియో మాత్రం చక్కర్లు కొడుతోంది.



## నిండిపోయిందన్న అనుపమ

టిల్లు స్క్వేర్ సినిమాకు థియేటర్లో అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. చూస్తుంటే వీకెండ్‌లోనే అన్ని ఏరియాల్లోనే బ్రేక్ ఈవెన్ కొట్టేలా ఉంది. నిర్మాత నాగవంశీ అన్నట్టుగా ఈ మూవీ వంద కోట్ల క్లబ్బులో జాయిన్ అయ్యేలా ఉంది. ఇప్పటికే దగ్గరదగ్గరగా యాభై కోట్ల గ్రాస్ మార్క్‌ను టిల్లు గాడు తన జేబులో వేసుకున్నాడని తెలుస్తోంది.

అనుపమ ప్రస్తుతం టిల్లు స్క్వేర్ సక్సెస్‌తో ఫుల్ జోష్‌లో ఉందనిపిస్తోంది. అనుపమకు ఇది చాలా కొత్త పాత్ర. ఎప్పుడూ అనుపమ పక్కింటి అమ్మాయిలా, పద్దతైన పాత్రల్లో కనిపిస్తూ ఉండేది. కానీ మొదటి సారిగా తన హద్దుల్ని చెరిపేసుకుంది. రొమాంటిక్ సీన్లలో రెచ్చిపోయింది. లెక్కలేనన్ని లిప్ లాక్‌లు పెట్టేసింది. ఇక బోల్డ్ సీన్లకు కొదువే లేకుండాపోయింది. తన కెరీర్‌లోనే ఇదొక భిన్నమైన, టర్నింగ్ పాయింట్ లాంటి కారెక్టర్‌ను అనుపమ పోషించింది. ఈ మూవీ హిట్టయింది కాబట్టి.. ఇకపై అనుపమకు ఇలాంటి రోల్స్ బాగానే వస్తాయి.

పైగా తాను మొదటి సారి చేసిన ఈ ప్రయోగానికి మంచి స్పందన వస్తుండటంతో అనుపమ కూడా ఫుల్ ఖుషీ అవుతున్నట్టుగా ఉంది. ఇక టిల్లు స్క్వేర్‌కు వస్తున్న స్పందన చూసి యూనిట్ కూడా హ్యాపీగానే ఉన్నట్టుగా ఉంది. ఇక ఈ మూవీకి మంచి కలెక్షన్లు వస్తున్నాయి. చూస్తుంటే వీకెండ్‌లోనే ఈ మూవీ బ్రేక్ ఈవెన్ అవుతుందని అంటున్నారు. ఇప్పటికే చాలా ఏరియాల్లో బ్రేక్ ఈవెన్‌కు దగ్గరగా వచ్చిందని అంటున్నారు. ఇక సండే కలెక్షన్ల కూడా కలిపితే చాలా చోట్ల బ్రేక్ ఈవెన్ అవుతుందని చెబుతున్నారు.

ఇక ఈ మూవీని థియేటర్లో చూసి అన్ని వర్గాల ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తున్నారు. రొమాంటిక్ సీన్లకు ఓ తాత ముసిముసి నవ్వులు నవ్వుతూ, సిగ్గు పడ్డ వీడియో ఒకటి బాగానే ట్రెండ్ అయింది. ఈ వీడియో చివరకు అనుపమ వద్దకు చేరుకుంది. ఈ వీడియో చూసి గుండె నిండిపోయిందన్నట్టుగా ఆమె తన ఇన్ స్టా స్టోరీలో పెట్టేసుకుంది. టిల్లు స్క్వేర్ సినిమా బ్లాక్ బస్టర్ దిశగా వెళ్తుండటంతో మూడో పార్టుని కూడా మేకర్లు అనౌన్స్ చేశారు. టిల్లు క్యూబ్ ఉంటుందని నిర్మాతలు ప్రకటించారు. డీజే టిల్లులో రాధికగా నేహా శెట్టి, టిల్లు స్క్వేర్‌లో లిల్లీగా అనుపమ అదిరిపోయే పర్ఫామెన్స్‌లు ఇచ్చారు. మరి ఈ మూడో పార్టులో ఎవరు హీరోయిన్‌గా ఉంటారో చూడాలి.

## ప్లానింగ్‌కి తిరుగు ఉంటుందా..?



రాజమౌళి మహేష్ కాంబో సినిమాకు డైలాగ్స్ ని సాయి మాధవ్ బుర్రా రాస్తున్నారని తెలుస్తుంది. ఇంటర్నేషనల్ లెవెల్‌లో భారీ క్రేజ్ తెచ్చుకున్న రాజమౌళి తను చేయబోతున్న నెక్ట్స్ సినిమా కోసం పెద్ద ప్లానింగ్ లోనే ఉన్నాడని తెలుస్తుంది. రీసెంట్‌గా జపాన్‌లో స్పెషల్ ప్రీమియర్ కోసం వెళ్లిన రాజమౌళి అక్కడ తన తర్వాత సినిమా కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కోసం స్పెషల్ అప్డేట్ ఇచ్చి సర్ ప్రైజ్ చేశాడు. మహేష్‌తో తను సినిమా చేస్తున్నానని రాజమౌళి మన దగ్గర ఎక్కడ ప్రస్తావించలేదు కానీ జపాన్ ఆడియన్స్ కు ఆ విషయాన్ని కన్ఫర్మ్ చేశాడు. ఈ సినిమా కథ గురించి అప్పట్లో విజయేంద్ర ప్రసాద్ సౌత్ ఆఫ్రికా రైటర్ విల్బర్ స్మిత్ బుక్స్ ఆధారంగా మహేష్ సినిమా స్క్రిప్ట్ రాస్తున్నామని అన్నారు, ఫారెస్ట్ అడ్వెంచర్ గా రాబోతున్న ఈ సినిమా ఆడియన్స్ అంచనాలకు మించి ఉండేలా రాజమౌళి ప్లాన్ చేస్తున్నారట. జక్కన్న ప్లాన్ చేస్తే దానికి తిరుగు ఉండదు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. రాజమౌళి మహేష్ కాంబో సినిమాకు డైలాగ్స్ ని సాయి మాధవ్ బుర్రా రాస్తున్నారని తెలుస్తుంది. ఆర్ఆర్ఆర్ సినిమాకు ఆయన మాటలు అందించారు. రాజమౌళి తెరకెక్కించే సన్నివేశానికి సాయి మాధవ్ బుర్రా మాటలు మరింత వెయిట్ తెచ్చేలా చేస్తాయి. ప్రస్తుతం సాయి మాధవ్ బుర్ర సినిమాకు డైలాగ్స్ రాసే పనిలో ఉన్నారని తెలుస్తుంది.' రాజమౌళి మహేష్ నిర్మాతలు త్వరలో ఒక ప్రెస్ మీట్ తో సినిమా గురించి డీటైల్స్ చెబుతారని తెలుస్తుంది. భారీ యాక్షన్ మూవీగా రాబోతున్న ఈ సినిమా కోసం మహేష్ ఇప్పటికే తన కొత్త లుక్ కోసం ప్రయత్నిస్తున్నాడు. మహేష్ ని ఇప్పటివరకు ఎవరు చూపించని విధంగా రాజమౌళి చూపించబోతున్నారని అర్థమవుతుంది. ట్రిపుల్ ఆర్‌తో ఇంటర్నేషనల్ మార్కెట్ ని టచ్ చేసిన రాజమౌళి మహేష్ సినిమాను హాలీవుడ్ ఆడియన్స్‌ని కూడా దృష్టిలో పెట్టుకుని తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తుంది. అంతేకాదు సినిమాను తన రెగ్యులర్ సినిమాల్లా 3, 4 ఏళ్లు కాకుండా త్వరగా ఫినిష్ చేసి రిలీజ్ చేయాలని చూస్తున్నాడు రాజమౌళి. కేవలం తెలుగు సినిమాలతోనే పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్న మహేష్ రాజమౌళి సినిమాతో నేషనల్ లెవెల్ లో కాదు పాన్ వరల్డ్ లెవెల్‌లో సెన్సేషన్ సృష్టిస్తాడని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. అందుకే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుందా అని సూపర్ స్టార్ ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు.

## చూసుకోరు వెధవలు!..

మెగాస్టార్ చిరంజీవి తన మిడిల్ క్లాస్ కష్టాలు.. మిడిల్ క్లాస్ థాట్స్‌ని చెప్పుకొచ్చాడు. ఇక తనకు ఫ్యామిలీ స్టార్ అంటే తన తండ్రిగారే అని చెప్పుకొచ్చాడు. ఇక మిడిల్ క్లాస్ గురించి చెబుతూ చిరంజీవి అన్న మాటలు నెట్టింట్లో బాగానే వైరల్ అవుతోన్నాయి. విజయ్ దేవరకొండ, చిరంజీవి కలిసి డీఎంఎఫ్ (డిజిటల్ మీడియా ఫెడరేషన్) ఈవెంట్‌లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆదివారం ఏర్పాటు చేసిన ఈ ఈవెంట్‌లో విజయ్ ఎన్నో ప్రశ్నలను సంధించగా.. వాటికి చిరు ఎంతో ఫన్నీగా సమాధానాలు ఇచ్చారు. ఇక మిడిల్ క్లాస్ మెంటాలిటీస్ అంటూ విజయ్ తీసిన టాపిక్ ఎంతో సరదాగా సాగింది. ఈ స్థాయికి వచ్చినా కూడా షాంపు బాటిల్ చివర్లో.. నీళ్లు పోసి.. షేక్ చేసి వాడుకుని.. వదిలేస్తాను అంటూ విజయ్ దేవరకొండ చెప్పుకొచ్చాడు. ఇక చిరంజీవి సైతం ఇలాంటి పనులే చేస్తుంటాడట. విజయ్ అలా తన పద్దతుల గురించి చెబుతూ చిరంజీవి ఫుల్ ఎగ్జైట్ అయ్యాడు. తాను కూడా అలానే చేస్తానంటూ చెప్పుకొచ్చాడు. షాంపుని అలానే వాడుతానని, కొత్త సబ్బు, పాత సబ్బుని కలిపి ఓ సబ్బుగా కంప్రెస్ చేసి వాడుతాను అని తెలిపాడు. ఇంట్లో లైట్లు ఆన్ చేసి పెడుతారు.. గీజర్ ఆన్ చేసి పెడుతుంటారు.. అవన్నీ తానే ఫోన్ నుంచి ఆపరేట్ చేసి బంద్ చేస్తానని చెప్పుకొచ్చాడు. మొన్నే రామ్ చరణ్ బ్యాంకాకో ఏటో వెళ్లాడు.. వెళ్లేటప్పు డు రూంలో లైట్లు ఆన్ చేసి వెళ్లాడు.. వెధవలు ఆన్ చేయరు అని.. తానే ఫోన్ నుంచి ఆపరేట్ చేసి వాటిని ఆఫ్ చేశానంటూ చిరంజీవి ఫన్నీగా చెప్పుకొచ్చాడు. ఇలాంటి మిడిల్ క్లాస్ మెంటాలిటీ అవసరం అని, అన్నీ పొదుపుగా వాడుకోవాలని, కరెంటు, నీరు అన్నీ చాలా ముఖ్యమైనవని తెలిపాడు. ప్రస్తుతం బెంగళూరులోని ఫాంహౌస్‌లోనూ ఇంకుడు గుంతలు కట్టించానని, బెంగళూరు నీటి కష్టాలు వచ్చాయని.. అందుకే ముందు జాగ్రత్త తీసుకోవాలని సూచించాడు.



రష్మిక మందన్న రెండు మూడు లేడీ ఓరియంటెడ్ సినిమాలను కూడా చేస్తున్న విషయం తెల్సిందే. పుష్ప మరియు యానిమల్ సినిమాలతో పాన్ ఇండియా స్టార్ డమ్ దక్కించుకున్న రష్మిక మందన్న ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. ఇప్పటికే పుష్ప 2 సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు తమిళంలో ధనుష్‌కి జోడీగా ఒక సినిమా లో, హిందీలో ఒకటి రెండు సినిమాల్లో నటిస్తోంది. ఇంత బిజీగా ఉన్న రష్మిక మందన్న కొన్నాళ్లుగా వర్కౌట్స్ మానేశాను... మళ్లీ మొదలు పెట్టాను అంటూ ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇప్పుడు రష్మిక మందన్న రెండు మూడు లేడీ ఓరియంటెడ్ సినిమాలను కూడా చేస్తున్న విషయం తెల్సిందే. సోషల్ మీడియా లో రెగ్యులర్ గా పోస్టులు పెట్టే రష్మిక తాజాగా ఆసక్తికర పోస్ట్ షేర్ చేసింది. తన పెట్ డాగ్ ను బెడ్ పై పడుకోబెట్టుకుని సోషల్ మీడియాలో ఆ ఫోటోను షేర్ చేసింది. నా ఉదయం ఈమెతో చాలా

## మరీ అంత ప్రేమ ఏంటి శ్రీవల్లి...!

బెస్ట్ గా మారుతుంది అంటూ ఈ ఫోటోకు రష్మిక మందన్న లవ్ ఈమోజీని షేర్ చేసి మరీ కామెంట్ చేసింది. అందమైన ఈ ఫోటోకి నెటిజన్స్ క్యూట్ గా ఉందంటూ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఒక పెట్ డాగ్‌పై ఇంత అభిమానం, ప్రేమ ఏంటి అమ్మడు అంటూ చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థాయిలో ఒక పెట్‌ను ప్రేమించిన సెలబ్రి టీని మేము చూడలేదు అంటూ కొందరు సోషల్ మీడియాలో మాట్లాడుకుంటూ ఉన్నారు. మొత్తానికి రష్మిక తన పెట్ లవ్ ను ఇలా చూపించి అందరిని ఆశ్చర్య పరిచింది. రష్మిక మందన్న బాలీవుడ్ లో చేసిన గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచినా కూడా యానిమల్ సినిమాతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ ను సొంతం చేసుకుంది. దాంతో కచ్చితంగా ముందు ముందు హిందీలో సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి.

## ఇంటర్నేషనల్ లెవల్లో



సూపర్ స్టార్ మహేష్ బాబు 'గుంటూరు కారం' సినిమా ఈ ఏడాది సంక్రాంతికి రిలీజై ఫర్వాలేదనిపించింది. త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా థియేటర్లో కంటే ఓటీటీలో పెద్ద హిట్ అవ్వడం విశేషం. ఇక ఈ చిత్రంలో కుర్చీ మడతపెట్టి సాంగ్ మాత్రం ఓ ఊపు ఊపేసింది. ఇందులో మహేష్ బాబు-శ్రీలీల వేసిన స్టెప్పులకి థియేటర్లు దద్దరిల్లిపోయాయి. ఇక సోషల్ మీడియాలో అయితే ఈ పాటకి కుర్రాళ్లు అందరూ తెగ స్టెప్పులేశారు. అయితే తాజాగా ఈ పాట మరో అరుదైన గుర్తింపు కూడా దక్కించుకుంది.

గ్లోబల్ స్థాయిలో... తాజాగా కుర్చీ మడతపెట్టి సాంగ్‌ను అమెరికాలోని హ్యూస్టన్‌లో ప్లే చేశారు. అక్కడ టయోటా సెంటర్‌లో జరిగిన (నేషనల్ బాస్కెట్ బాల్ అసోసియేషన్) గేమ్ హాఫ్‌టైమ్‌లో ఈ పాటకి కొంతమంది డ్యాన్స్ చేశారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కుర్చీ మడతపెట్టి సాంగ్ గల్లీ నుంచి గ్లోబల్ స్థాయికి చేరిందంటూ మహేష్ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. థమన్ కంపోజ్ చేసిన ఈ పాటలో మహేష్ బాబు- శ్రీలీల వేసిన స్టెప్పులకి ఫ్యాన్స్ ఫ్యూజులు ఎగిరిపోయాయి. ఇక యూట్యూబ్‌లో అయితే ఇప్పటివరకూ ఈ వీడియో సాంగ్‌కి 158 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. ఈ పాటను శేఖర్ మాస్టర్ కంపోజ్ చేశారు.



## మరో శివుడు..

పోస్టర్ తోనే కిక్ ఇచ్చారుగా! ప్రస్తుతం మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ భక్త కన్నప్పలో కూడా శివ భక్తుడి జీవిత చరిత్రగా తెరకెక్కుతోంది. టాలీవుడ్ లో దేవుళ్ల చరిత్రతోపాటు వివిధ అంశాల ఆధారంగా ఇప్పటికే అనేక సినిమాలు తెరకెక్కిన విషయం తెలిసిందే. వాటిలో చాలా మూవీలు సూపర్ హిట్ అయ్యాయి. ఇప్పటికీ ఎవర్ గ్రీన్ గా ఉంటాయి. అయితే శివుడి పాత్రతో ఇప్పుడు మరికొన్ని సినిమాలు రాబోతున్నాయి. ప్రస్తుతం మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ భక్త కన్నప్పలో కూడా శివ భక్తుడి జీవిత చరిత్రగా తెరకెక్కుతోంది. అందులో ప్రభాస్ శివుడిగా కనిపించబోతు న్న విషయం తెలిసిందే. ఇప్పుడు టాలీవుడ్ లో శివుడి కాన్సెప్ట్ తో మరో సినిమా తెరకెక్కుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన అభిషేక్ పిక్చర్స్.. కొత్త మూవీ అనౌన్స్ చేసింది. ఎలాంటి వివరాలు వెల్లడించకుండా నేరుగా ప్రీ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేసింది. తెలుగు కొత్త సంవత్సరం ఉగాది పండుగ రోజు అంటే ఏప్రిల్ 9వ తేదీన సినిమా టైటిల్ ను ప్రకటించనున్నట్లు అభిషేక్ పిక్చర్స్ వెల్లడించింది. "స్మరామి నారాయణ తత్వ మవ్యయం.. ఓ గంభీరమైన సాహసం జరుగుతోంది. సినిమాటిక్ అనుభవాన్ని ఆస్వాదించడానికి సిద్ధంగా ఉండండి. థండర్ స్టూడియోస్ తో కలిసి మా ప్రొడక్షన్ నెం.9ను ఇక్కడ ఆవిష్కరిస్తున్నాం. ఏప్రిల్ 9న టైటిల్ ప్రకటన కోసం చూస్తూనే ఉండండి" అంటూ సోషల్ మీడియాలో అభిషేక్ పిక్చర్స్ సోమవారం షేర్ చేసింది. దీంతోపాటు ఎలక్ట్రిఫియింగ్ పోస్టర్‌ను షేర్ చేసింది. పోస్టర్‌లో భీకరమైన అవతారంలో ఉన్న శివుడు.. కొత్త విశ్వంలోకి ప్రవేశిస్తున్నట్లు కనిపిస్తున్నారు. నేలపై అంతా పుర్రెలు ఉండగా.. చుట్టూ అగ్నికీలలు వ్యాపిస్తున్నాయి. అక్కడికి కాస్త దూరంలో మంచు పర్వతం ఉంది. శివుని ముఖాన్ని చూపించలేదు మేకర్స్. కానీ చాలా కోపంగా ఉన్నట్లు మాత్రం కనిపిస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాతో ఆడియన్స్ ను సరికొత్త ఫాంటసీ ప్రపంచంలోకి తీసుకెళ్లనున్నారు నిర్మాత అభిషేక్ నామా. ప్రస్తుతం నెట్టింట ఈ పోస్టర్ పై జోరుగా చర్చ సాగుతోంది. మంచి కాన్సెప్ట్ తో ఈ సినిమా తెరకెక్కిస్తున్నట్లు అర్థమవుతోందని కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు. ప్రీ లుక్ పోస్టర్ తో ఓ రేంజ్ లో అంచనాలు క్రియేట్ అయ్యాయని చెబుతున్నారు. అభిషేక్ నామా.. భారీ బడ్జెట్ తో ఈ సినిమా రూపొందిస్తున్నట్లు అనిపిస్తోందని అంటున్నారు. ఏదేమైనా మరో 8 రోజులు ఆగితే కానీ.. సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవు. మరి మహా శివుడిగా ఏ హీరో కనిపిస్తాడో చూడాలి.